మాయలేల ... ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
05-11-2025,బుధవారం

## రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి మధ్య ముదురుతున్న మాటల యుద్ధం



**హైదరాబాద్,నవంబర్05:**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై ఘాటుగా స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ముందుగా అమలు చేయాలని,ఆపై ఇతర విషయాలపై చర్చించాలన్న డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ తమ ఎన్నికల హామీ కాదని స్పష్టం చేశారు.తమపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు హితవు పలికారు.రేవంత్ సవాల్ విసరగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు,వాగ్దానాలపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.బీజేపీ,బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందని రేవంత్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.కేసీఆర్,హరీశ్ రావుల అరెస్టులపై రేవంత్ సవాల్ విసరగా,కిషన్ రెడ్డి ఇచ్చిన ఈ ప్రతిస్పందనతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి

## ఉపరితల ఆవర్తనంతో ఈ జిల్లాల్లో వర్షాలు




**విజయవాడ,నవంబర్05:**పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, ప్రభావం ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలపై పడింది.(ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం,ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొంది.ప్రస్తుతం కోనసీమ,కృష్ణా,గుంటూరు, బాపట్ల,ప్రకాశం,నెల్లూరు,కర్నూలు,కడప,తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.ముఖ్యంగా తీరప్రాంత జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉండటంతో రైతులు, మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అటులో ఇవాళ్టితో హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో వర్షాలు ముగుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా నవంబర్ 6 వరకు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.ఉమ్మడి హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్,మెదక్,నిజామాబాద్,నిర్మల్ జిల్లాల్లో బుధవారం,గురువారాల్లో ప్రధానంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.అయితే నవంబర్ 7 తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొనే అవకాశముందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.



## బీజేపీ విజయం కోసం ఎన్నికల సంఘం సహకరిస్తున్నది..రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,నవంబర్ 05:**2024 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 25లక్షల ఫేక్ ఓట్లతో బీజేపీ విజయం సాధించినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.కేంద్ర ఎన్నికల సంఘం వైఖరిని ఖండిస్తూ ఇవాళ ఆయనఢిల్లీలో మాట్లాడారు. హర్యానాలో ఉన్న ఓటర్లలో ప్రతి 8 మంది ఓట్లలో ఒకరు నకిలీ ఓటరు ఉన్నట్లు ఆరోపించారు.బీజేపీ విజయం కోసం ఎన్నికల సంఘంసహకరిస్తున్నట్లు రాహుల్‌గాంధీఆరోపించారు. డూప్లికేట్,ఫేక్ ఓటర్లతో బీజేపీవిజయానికి ఈసీ సహకరిస్తున్నట్లు విమర్శించారు.ఫేక్‌ఓట్లకు సంబంధించిన ఫోటోలు,రికార్డులను ఆయన మీడియాకు చూపించారు.బీహార్‌లోనూ ఇదే జరుగుతుందని,ఇలాంటి వ్యవస్థ పరిశ్రమగా మారిందని, దీన్ని ఈ వ్యవస్థను మార్చలేమని,ఎందుకంటే ఓటర్ల జాబితా చివరి నిమిషంలో తయారవు తుందని,ఇది ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని చంపడమే అని ఆయన పేర్కొన్నారు.

## యువత కోసం నైపుణ్యం పేరుతో సరికొత్త పోర్టల్




**విజయవాడ,నవంబర్05:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో వినూత్న అడుగు వేసింది.రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన ప్రత్యేక పోర్టల్ నైపుణ్యంను త్వరలో ప్రారంభించనుంది.ఈ నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ఈ పోర్టల్ ను అధికారికంగా ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఈ ప్రాజెక్ట్ దేశంలోనే తొలిసారి అమలు కాబోవడం విశేషం.నైపుణ్యం పోర్టల్ లక్ష్యం యువత సామర్థ్యాలను సరిగ్గా అంచనావేసి,వారికి తగిన శిక్షణా అవకాశాలు,ఉద్యోగ మార్గాలను చూపడం. ఇప్పటి వరకు సాధారణంగా రాతపరీక్షలు లేదా ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల నైపుణ్యాలు అంచనా వేయబడుతుండగా,ఈ కొత్త పోర్టల్‌లో ఏఐ టెక్నాలజీ ద్వారా అభ్యర్థుల ప్రొఫైల్‌ను విశ్లేషించి,వారి నైపుణ్య స్థాయిని అంచనావేసి,ఎక్కడ లోపాలు ఉన్నాయోగుర్తిస్తుంది.అంతేకాకుండా,అభ్యర్థులు తమవివరాలు నమోదు చేసి ఏఐ సహాయంతో సులభంగా తమ రెజ్యూమెను తెలుగు,హిందీ,ఆంగ్ల భాషల్లో తయారు చేసుకోవచ్చు.కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఈశ్రమ్ ఈ పోర్టల్‌ను అత్యంత పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న కీలక డేటాను అనుసంధానిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఈశ్రమ్,ఆధార్,డిజి లాకర్,ఈపీఎఫ్ వంటి వివరాలతో పాటు,రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఉద్యోగుల వివరాల వరకు అన్నింటినీ దీనికి లింక్ చేస్తున్నారు.దీనివల్ల అభ్యర్థి ఇప్పటికే ఉద్యోగంలో ఉన్నారా?లేదా? ఇచ్చిన వివరాలు వాస్తవమా?కాదా?అనే విషయాలనునిర్ధారించుకోవచ్చు.నిరుద్యోగులకు,ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేస్తుంది.నౌకరీ,విజన్ ఇండియా వంటి ప్రముఖ జాబ్ పోర్టల్స్‌తో పాటు ఇన్ఫోసిస్, యునిసెఫ్ వంటి సంస్థల లెర్నింగ్ ప్లాట్‌ఫాంలు కూడా ఇందులో అందుబాటులో ఉంటాయి.ఆస్క్ విద్య అనే వర్చువల్ అసిస్టెంట్ కంపెనీలు తమ పాన్ కార్డు వివరాలతో నేరుగా రిజిస్టర్ చేసుకొని,తమకు కావాల్సిన ఉద్యోగ ఖాళీల వివరాలను నమోదు చేయవచ్చు.ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లోని ఉద్యోగాల సమాచారం ఇక్కడ కనిపిస్తుంది.ఆస్క్ విద్య అనే వర్చువల్ అసిస్టెంట్ ద్వారా అందుబాటులో ఉన్న కోర్సులు,శిక్షణా కేంద్రాల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు.అభ్యర్థులు తమకు నచ్చిన కోర్సును ఎంచుకొని, సమీపంలోని నైపుణ్య కళాశాలలో చేరవచ్చు.శిక్షణ పూర్తయ్యాక,ఏఐ వారి పురోగతిని మదింపు చేస్తుంది.మొత్తం మీద,నైపుణ్యం పోర్టల్ ద్వారా ఒకే వేదికపై శిక్షణ,సామర్థ్యాల అంచనా,ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అన్ని సేవలను అందించి,యువతకు ఉపాధి మార్గాలను సులభతరం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆసియా2026 ర్యాంకింగ్స్‌లో భారత్ కు చోటు





**న్యూఢిల్లీ,నవంబర్ 05:**లండన్ కేంద్రంగా పనిచేసే క్యూఎస్ సంస్థ తాజాగా విడుదల చేసిన ఆసియా2026 విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్‌లో భారత్ మరోసారి ప్రతిష్ఠాత్మక స్థానం దక్కించుకుంది. దేశంలోని ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ-ఢిల్లీ,మద్రాస్,బాంబే,కాన్పూర్, ఖరగ్‌పూర్‌తో పాటు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్,బెంగళూరు మరియు ఢిల్లీ విశ్వవిద్యాలయాలు టాప్100లో చోటు దక్కించుకున్నాయి.ఈ ఏడాది మొత్తం భారతదేశానికి చెందిన 7 విద్యాసంస్థలు టాప్100లో,20 సంస్థలు టాప్200లో,అలాగే 66 సంస్థలు టాప్500లో నిలిచాయి.హాంకాంగ్ విశ్వవిద్యాలయం ఆసియా ర్యాంకింగ్స్‌లో తొలి స్థానంలో నిలిచింది.ఐఐటీల ప్రదర్శన, ప్రధాని హర్షం భారతీయ సంస్థల్లో ఐఐటీ ఢిల్లీ 59వ స్థానంతో దేశంలో అత్యుత్తమ ర్యాంకును సాధించింది.ఇది ఐదేళ్లుగా వరుసగా ఈ స్థానంలోనే కొనసాగుతోంది.ఐఐటీ ఢిల్లీ గత రెండేళ్లలో 197వ స్థానం నుంచి 123వ స్థానానికి మెరుగుపడింది.అయితే,క్యూఎస్ ర్యాంకింగ్స్ 2025లో 118వ ర్యాంక్ సాధించిన ఐఐటీ బాంబే ఈసారి కాస్త వెనుకబడి 129వ స్థానానికి పడిపోయింది.క్యూఎస్ నివేదిక ప్రకారం,గత ఏడాదితో పోలిస్తే 36 భారతీయ సంస్థలు తమ ర్యాంకులను మెరుగుపర్చుకోగా,16 యథాతథంగా ఉన్నాయి.ముఖ్యంగా స్టాఫ్ విత్ పీహెచ్‌డీ విభాగంలో భారత్ ఆసియా వ్యాప్తంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది.ఐఐటీ మద్రాస్ 47 స్థానాలు మెరుగుపరుచుకుని 180వ స్థానంలో నిలిచింది.ఈ ర్యాంకింగ్స్‌లో భారతీయ యూనివర్సిటీలు నాలుగో స్థానంలో నిలిచాయి.భారతీయ విశ్వవిద్యాలయాల సంఖ్య పెరగడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు.పరిశోధన,ఆవిష్కరణలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.కొత్త విశ్వవిద్యాలయాల ప్రవేశం, ఇతర వివరాలు ఈసారి క్యూఎస్ ర్యాంకింగ్స్ జాబితాలో ఎనిమిది భారతీయ విద్యాసంస్థలు కొత్తగా ప్రవేశించాయి. 11ప్రభుత్వ,ఆరుప్రైవేట్‌యూనివర్సిటీలు ఈ ఏడాది తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాయి.షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ (503వ స్థానం),చండీగఢ్ యూనివర్సిటీ (575వ స్థానం),బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (668వ స్థానం) వంటివి ఈ జాబితాలో ఉన్నాయి.మొత్తం 41 భారతీయవిశ్వవిద్యాలయాలు టాప్ 80వశాతంలో చోటు దక్కించుకున్నాయి. ఇతర వనరులు కూడా వివిధ లను అగ్ర సంస్థలుగా హైలైట్ చేస్తున్నాయి, మొత్తం ఇంజనీరింగ్ విభాగంలో మద్రాస్ అగ్రస్థానంలో ఉంది.

## హైకోర్టు లో సాక్షికి షాక్ పిటిషన్ల కొట్టివేత



**విజయవాడ,నవంబర్05:**ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సాక్షిదినపత్రికకు ఎదురుదెబ్బ తగిలింది.అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ జారీ చేసిన షోకాజ్ నోటీసులను సవాల్ చేస్తూ సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డి,చీఫ్ రిపోర్టర్ బి.ఫణికుమార్ దాఖలు చేసినపిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.ఈ కేసుపై మంగళవారం జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ తీర్పు వెలువరించారు.ఆయన వ్యాఖ్యానిస్తూ పిటిషనర్లు అపరిపక్వ దశలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించారని పేర్కొన్నారు.ఎమ్మెల్యేల శిక్షణ తరగతులపై ప్రచురితమైన కథనానికి సంబంధించి అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ సాక్షిపత్రికకు నోటీసులు జారీ చేసింది.దానిని సవాల్ చేస్తూ పత్రిక ప్రతినిధులు కోర్టును ఆశ్రయించగా,హైకోర్టు కమిటీ విచారణ ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టంచేసింది. షోకాజ్ నోటీసు జారీ తర్వాత ఇంకా పలు దశలు ఉంటాయని,పిటిషనర్ల వివరణను కమిటీ పరిశీలించే అవకాశం ఉందని పేర్కొంది.అడ్వకేట్ జనరల్ వాదనలను సమర్థించిన హైకోర్టు, ఆర్టికల్ 194(శాసన సభహక్కులు)మరియు ఆర్టికల్ 19 (వాక్ స్వాతంత్రం)మధ్య ఉన్నసంబంధంపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇప్పటికే విచారణ జరుపుతోందని గుర్తుచేసింది.అలాంటి పరిస్థితిలో కమిటీ పనిలో జోక్యం సరైంది కాదని స్పష్టం చేస్తూ,పిటిషన్లు అపరిపక్వమైనవని పేర్కొని వాటిని కొట్టివేసింది.

## ఫోన్ ట్యాప్ కేసులో టీవీ5 మూర్తిపై కేసు



**హైదరాబాద్,నవంబర్05:**టీవీ5 మూర్తి అంటే తెలియని వారుండరు.నిత్యంతన వార్తలతో ప్రత్యర్థుల గుండెల్లో వణుకు పుట్టించ ఆయన పైఎఫ్ఐఆర్‌నమోదు అయ్యింది.నటుడు ధర్మ సత్యసాయి మహేష్ ఫోన్‌ను టీవీ5 మూర్తిట్యాప్‌చేసి,రూ.10 కోట్లు డిమాండుచేస్తున్నాడు.దీంతో ధర్మ సత్యసాయి కోర్టును ఆశ్రయించాడు.కోర్టు ఆదేశాలతో పోలీసులు టీవీ5 మూర్తిపై కేసు నమోదుచేశారు. కోర్టును ఆశ్రయించిన నటుడు హైదరాబాద్ టీవీ5 మూర్తి తన ఫోన్ ట్యాప్‌చేసి,తన వ్యక్తిగత వివరాలు టెలికాస్ట్ చేస్తూ,రూ.10కోట్లు డిమాండ్ చేస్తున్నారు.దీంతో ఏపీ మాజీ మంత్రి కాకాని వెంకటేశ్వరరావు కుమారుడు,నటుడు ధర్మ సత్యసాయి మహేష్ కోర్టును ఆశ్రయించారు.తన ఫోన్ ట్యాప్ చేసి,వ్యక్తిగత విషయాలను టీవీలో టెలికాస్ట్ చేసి,రూ.10 కోట్లు ఇవ్వాలని మూర్తి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.కోర్టు ఆదేశాలతో ఎ1గా గౌతమి చౌదరి,ఎ2గా మూర్తిని చేరుస్తూ ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేశారు కూకట్ పల్లి పోలీసులు.

## 4 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం హామీ




**హైదరాబాద్,నవంబర్05:**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో 30 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పారీ గెలుపు సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్‌లో 4 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.మహిళల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు ప్రజలకు,ముఖ్యంగా మహిళలకు మోసం చేశాయని రేవంత్ విమర్శించారు.మన ఆడబిడ్డలు సంతోషంగాఉన్నా వారిని చూసి ఈరెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయి"అని ఆయన వ్యాఖ్యానించారు.మహిళా సెంటిమెంట్ పేరుతో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మళ్లీ మోసపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి,వేల కోట్ల ఆస్తులు సంపాదించిన కేటీఆర్ తన చెల్లెలికి పావులా కూడ ఇవ్వలేదని" వ్యాఖ్యానించారు.కాళేశ్వరం అవినీతి కేసులో మోదీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌ను బీజేపీ కాపాడుతోంది.రెండు పార్టీలు కలిసి రాజకీయంగా లాభం పొందే ప్రయత్నంలో ఉన్నాయి.అవసరమైతే బీఆర్ఎస్-బీజేపీ విలీనం జరగొచ్చని పరిస్థితి ఉంది" అని రేవంత ఆరోపించారు.అలాగే ఫార్ములా ఈ కారు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆయన విమర్శించారు.చివరగా,సోనియా గాంధీ ఆదేశాల మేరకు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని రేవంత్ స్పష్టం చేశారు.

## గూడ్స్ నుఢీకొన్నరైలు11మందిమృతి. ఎక్స్‌గ్రేషియా



**బిలాస్‌పూర్,నవంబర్05:**ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్ జిల్లాలో నిన్న మధ్యాహ్నం ఘోర రైలు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోగా,మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు.దేశవ్యాప్తంగా ఈఘటన రైల్వే భద్రతా వ్యవస్థపై మరోసారి ప్రశ్నలులేవనెత్తింది.బిలాస్‌పూర్ స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న ఓ గూడ్స్ రైలును వేగంగా వచ్చిన లోకల్ ప్యాసింజర్ ట్రైన్ ఢీకొట్టింది.లోకల్ ట్రైన్ సిగ్నల్‌ను దాటి ముందుకు వెళ్లడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.బిలాస్‌పూర్‌కట్నీ సెక్షన్‌లో ఈ ప్రమాదం సంభవించింది.ఢీకొన్న తీవ్రతకు లోకల్ ట్రైన్ బోగీలు చెల్లాచెదురై పట్టాలు తప్పాయి.విద్యుత్ తీగలు,సిగ్నలింగ్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నాయి.సమాచారం అందిన వెంటనే రైల్వే సహాయక బృందాలు,ఆర్‌పీఎఫ్ సిబ్బంది,స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు.ప్రమాదంపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత విషాదకరమైన ఘటన అని పేర్కొన్నారు.బిలాస్‌పూర్ కలెక్టర్‌తో మాట్లాడి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించినట్లు తెలిపారు.మరోవైపు, రైల్వే శాఖ మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5 లక్షలు,స్వల్ప గాయాలైన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.ఈ ఘటనపై రైల్వే సేఫ్టీ కమిషనర్ ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు జరిపి,ప్రమాదానికి కచ్చితమైన కారణాలను తేల్చనున్నారు.ఈ ప్రమాదం కారణంగా పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.ఎల్‌టీటీషాలిమార్ ఎక్స్‌ప్రెస్,ముంబై హౌరా మెయిల్,గోండియారాయ్‌గఢ్ జన్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు.ట్రాక్‌ను క్లియర్ చేసి,రాకపోకలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయండి: షఫీయుద్దీన్



**హైదరాబాద్,నవంబర్05:** మాజీ మంత్రి మరియు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఓ ఫిర్యాదు చేరింది.ఎన్నికల ప్రచారంలో మైనర్లను పాల్గొనిపెట్టారని ఆరోపిస్తూ ఓటరు షఫీయుద్దీన్ తన ఫిర్యాదులో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కేటీఆర్ ఉద్దేశపూర్వకంగా ఎన్నికలనియమావళిని ఉల్లంఘించారని,పిల్లలను ప్రచారంలో ఉపయోగించడం చట్టానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ఇక కేటీఆర్ ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు కూడా వివాదాస్పదమయ్యాయి. ఓటుకు రూ.5 వేలు తీసుకోండి,కానీ బీఆర్ఎస్‌కే ఓటేయండి"అనే ఆయన వ్యాఖ్య ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ విమర్శించారు.ఈ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం స్వయంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మరోవైపు, కాంగ్రెస్ నేతలే తనపై కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపిస్తూ,జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు కోసం కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈఆరోపణలు,ఫిర్యాదుల నేపథ్యంలో ఉపఎన్నిక వేళరాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఎందుకంటే బీజేపీ, బీఆర్ఎస్ ఒకరికి ఒకరు సహకరిస్తున్నారు" అని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వెనుక పెద్ద లాబీ ఉందని, రాష్ట్ర ప్రజల డబ్బు దోచుకున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# డాక్టర్ కృతిక రెడ్డి హత్య.. ఐదుగురు మహిళలకు మెసేజ్ పంపిన భర్త



**బెంగళూరు, నవంబర్05:**బెంగళూరు నగరంలో చోటుచేసుకున్న డాక్టర్ కృతిక రెడ్డి హత్య కేసు రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది.ఇటీవల ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్‌లో బయటపడిన వివరాలు అందరినీ షాక్‌కు గురి చేశాయి.జనరల్ సర్జన్ డాక్టర్ మహేంద్ర రెడ్డి,తన భార్య మరియు స్కిన్ స్పెషలిస్ట్ అయిన డాక్టర్ కృతిక రెడ్డిని అనస్థీషియా ఇంజెక్షన్‌తో హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఆమె మృతిచెందిన నాలుగు వారాల తర్వాత,మహేంద్ర ఐదుగురు మహిళలకు నీ కోసమే నా భార్యను చంపేశా అనే సందేశాన్ని పంపినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ సందేశాన్ని సాధారణ మెసేజింగ్ యాప్స్ ద్వారా కాకుండా,ఒక డిజిటల్ పేమెంట్ యాప్ ట్రాన్సాక్షన్ నోట్స్ సెక్షన్‌లో పంపినట్లు దర్యాప్తులో తేలింది.ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలించిన మొబైల్ డేటా,ల్యాప్‌టాప్ సమాచారంలో ఈ విషయాలు బయటపడ్డాయి.మహేంద్ర రెడ్డి గతంలో పరిచయమైన మహిళలతో మళ్లీ సంబంధాలు కొనసాగించేందుకు అనేక ప్రయత్నాలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈమెసేజ్ అందుకున్నవారిలో మహేంద్ర ప్రేమ ప్రతిపాదనను తిరస్కరించిన మరో వైద్యురాలు కూడా ఉన్నట్లు సమాచారం.ఈ వివరాలు వెలుగులోకి రావడంతో,డాక్టర్ కృతిక కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మన పిల్లను ఇలా క్రూరంగా చంపినవాడికి కఠిన శిక్ష తప్పక పడాలి" అంటూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.మహేంద్ర రెడ్డి హత్యకు ముందు మరియు తర్వాత చేసిన అన్ని డిజిటల్ లావాదేవీలను పోలీసులు విశ్లేషిస్తున్నారు.దర్యాప్తు ఇంకా కొనసాగుతుండగా,భవిష్యత్తులో మరిన్ని షాకింగ్ విషయాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# థియేటర్లలో తినుబండారాల ధరలు పై సుప్రీంకోర్టు ఆందోళన




**న్యూఢిల్లీ, నవంబర్ 05:**దేశవ్యాప్తంగా సినిమా థియేటర్లలో టికెట్ ధరలతో పాటు తినుబండారాల రేట్లు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి.ఈ పరిస్థితిపై సుప్రీంకోర్టు కూడా తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది. సినిమా చూసే సామాన్య ప్రేక్షకుడి పై భారం రోజురోజుకీ పెరుగుతోందని, టికెట్‌తో పాటు పాప్‌కార్న్,కూల్‌డ్రింక్స్ వంటి ఫుడ్‌ఐటమ్స్ ధరలు సాధారణ ప్రజలకు అందనంతగా మారిపోయాయని కోర్టు వ్యాఖ్యానించింది.ఇటీవల కర్ణాటక ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను రూ.200కు పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన మల్టీప్లెక్స్ అసోసియేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

# రిపబ్లికన్ల ఓటమిపై ట్రంప్ వింత వాదన



**వాషింగ్టన్, నవంబర్05:**అమెరికాలో ఈ రోజు కీలకమైన ఎన్నికల ఫలితాలు ఈ రోజు అమెరికాలో నాలుగు ప్రముఖ రాష్ట్రాల్లో న్యూయార్క్,వర్జీనియా,కాలిఫోర్నియా,మరియు న్యూజెర్సీ లో గవర్నర్,మేయర్ ఎన్నికలు జరిపారు.ఈ ఎన్నికలలో డెమోక్రాట్ల విజయం సాధించారు.న్యూయార్క్ లో,భారత సంతతికి చెందిన జోహ్రాన్మామ్దానీ మేయర్‌గా ఎన్నికయ్యారు.ఈ విజయంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన స్పందన వ్యక్తం చేశారు.ఆయన తన ట్రూత్ సోషల్ పేజీలో పోస్ట్ పెట్టి, డెమోక్రాట్ల విజయం కారణం తన పేరుతో కూడిన బ్యాలెట్ లేని ఆందోళన అని వ్యాఖ్యానించారు.ఆయన ఇతర వ్యాఖ్యల్లో, రిపబ్లికన్లు ఓడిపోవడానికి షట్ డౌన్ కూడా ప్రధాన కారణమని చెప్పారు.కాలిఫోర్నియాలో ఎన్నికలపై ట్రంప్ అసహనం కాలిఫోర్నియాలో ఎన్నికల ఫలితాలను స్వీకరించని ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు.రాజ్యాంగ వ్యతిరేకంగా రీమ్యాపింగ్ జరిగిందని, ఓటింగ్ ప్రాసెస్‌లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు.అదేవిధంగా,మెయిల్‌ఇన్ ఓట్లను పక్కనపెట్టడం చాలా గంభీరమైన విషయమని ట్రంప్ మండిపడ్డారు.న్యూయార్క్ లో,జోహ్రాన్మామ్దానీ విజయం సాధించిన తరవాత,ట్రంప్ మద్దతుదారులు అక్కడి ప్రచార కార్యాలయంలోని స్క్రీన్‌పై ట్రంప్ మీ అధ్యక్షుడు" అనే సందేశాన్ని ప్రదర్శించారు.ఈ సంఘటన జోహ్రాన్మామ్దానీ విజయం జరుపుకుంటున్న సమయంలో జరిగింది.ఈ వీడియో క్లిప్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సందేశాన్ని వైట్ హౌస్ కూడా అధికారికంగా ప్రకటించిన విషయం ఆసక్తికరంగా మారింది.

# సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా కొత్త క్యాన్సర్ మందు!



**వాషింగ్టన్, నవంబర్05:**అమెరికాలోని నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు క్యాన్సర్ చికిత్సలో పెద్ద ముందడుగు వేశారు.వారు కీమోథెరపీ ఔషధం 5ఫ్లోరోయురాసిల్ (5) ను నానోటెక్నాలజీ సాయంతో కొత్త రూపంలో రూపొందించారు.ఈ రూపం స్ఫెరికల్ న్యూక్లియిక్ యాసిడ్ గా పిలవబడుతుంది.ఈ కొత్త ఔషధం పాత 5 కంటే 20,000 రెట్లు ఎక్కువ ప్రభావవంతంగా పనిచేస్తుంది.ముఖ్యంగా,ఇది ఆరోగ్యకరమైన కణజాలానికి ఎలాంటి హాని చేయకుండా కేవలం క్యాన్సర్ కణాలపైనే దాడి చేస్తుంది.శాస్త్రవేత్తల ప్రకారం,ఈ పద్ధతి లుకేమియా వంటి రకాల క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు తీసుకురావొచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సమర్ధవంతమైన చికిత్స అందించడం ఈ పరిశోధన ప్రధానలక్ష్యం.భవిష్యత్తులో ఇది క్యాన్సర్ చికిత్సలో కొత్తదశను ప్రారంభించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.క్యాన్సర్ కోసం టార్గెటెడ్ థెరపీ అనేది క్యాన్సర్ కణాలలోని నిర్దిష్ట రసాయనాలపై దాడి చేసే మందులను ఉపయోగించే చికిత్స.ఈ రసాయనాలను నిరోధించడం ద్వారా, టార్గెటెడ్ చికిత్సలు క్యాన్సర్ కణాలు చనిపోయేలా చేస్తాయి.మీఆరోగ్య సంరక్షణ బృందంతో ఈ అంశాలను పరిగణించండి:

# యోగి ఆదిత్యనాథ్ పై అఖిలేశ్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబర్03:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నేతల మధ్య వ్యక్తిగత దూషణలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.ఎన్డీయే కూటమి తరఫున ప్రచారం చేస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్,ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌లపై తీవ్ర విమర్శలు చేశారు.అప్పు, పప్పు, తప్పు: యోగి ఎద్దేవా ముజఫరాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో యోగి ఆదిత్యనాథ్ ఈ ముగ్గురిని ఎద్దేవా చేస్తూ వారిని అప్పు,పప్పు,తప్పు (తేజస్వి,రాహుల్,అఖిలేశ్) లను ఉద్దేశించి) అంటూ సంబోధించారు.గాంధీజీ చెప్పిన మూడు కోతులు చెడు మాట్లాడొద్దని, చెడు వినొద్దని,చెడు చూడొద్దని చెబుతాయని,కానీ బీహార్‌లో ఉన్న ఈ మూడు కోతులు మాత్రం రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు చెబుతూ మభ్యపెట్టి తిరిగి జంగిల్ రాజ్ పాలనను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాయని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.యోగి వ్యాఖ్యలపై అఖిలేశ్ ఫైర్ యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై అ ఖిలేశ్ యాదవ్ తీవ్రంగా స్పందించారు.తాజాగాఆయనమాట్లాడుతూ,ఎన్డీయే కూటమిలోని బీజేపీ తరచుగా గాంధీజీ చెప్పిన మూడు కోతులను



గుర్తుచేసుకోవడానికి ప్రధాన కారణం కీలక అంశాల పైనుంచి ప్రజలను డైవర్ట్ చేయడమేనని ఆరోపించారు.నిజానికి ఆయన (యోగి ఆదిత్యనాథ్)ను కోతుల గుంపు మధ్య కూర్చోబెడితే నువ్వు కానీ,నేను కానీ గుర్తుపట్టలేం" అంటూ అఖిలేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# తెలుగు రాష్ట్రాలను అనుసరిస్తున్న న్యూయార్క్

## కొత్త మేయర్..ఇక ఫ్రీ బస్సు



**వాషింగ్టన్, నవంబర్03:**న్యూయార్క్ కొత్త మేయర్ గా డెమోక్రాట్ పార్టీకి చెందిన జోహ్రాన్ మజ్దానీ గెలుపొందారు. భారత మూలాలున్న వ్యక్తి ఈయన.ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడు అయిన జోహ్రాన్ హిందీ చక్కగా మాట్లాడతారు.జోహ్రాన్ కు 49శాతం ఓట్ల మెజార్టీతో న్యూయార్క్ మేయర్ గా గెలుపొందారు.విజయం అనంతరం జోహ్రాన్ మామ్దానీ చేసిన ప్రసంగంలో భారత మొదటి ప్రధాని నెహ్రూ చేసిన ట్రైస్ట్ విత్ డెస్టినీఖీ ప్రసంగాన్ని ఉటంకించారు.అతి చిన్న వయసు మేయర్ గా రికార్డు సాధించారు.మహిళలకు ఫ్రీ బస్సు న్యూయార్క్ ఎన్నికల్లో గెలిస్తే మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యంతో పాటు పిల్లల సంరక్షణను, ప్రభుత్వమే నిర్వహించే కూరగాయల దుకాణాలను ఏర్పాటు చేస్తానని జోహ్రాన్ వాగ్దానం చేశాడు.రెండు తెలుగు రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమల్లో ఉంది. అలాగే కర్ణాటకలోనూ ఈ సదుపాయం ఉంది.దీంతో జోహ్రాన్ దీన్ని కాపీకొట్టారని అనుకుంటున్నారు.అంతేకాదు మన ప్రభుత్వ పథకాలు విదేశాల్లో ఉన్నవారిని సైతం ఆకర్షిస్తున్నాయని భారతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.ప్రస్తుతం మనదేశంలో ఢిల్లీ, కర్ణాటక,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను ప్రభుత్వాలు నడుపుతున్నాయి.

# విద్యా రంగం పతనం - కాంగ్రెస్‌పై బండి సంజయ్ విమర్శలు

**హైదరాబాద్, నవంబర్05:**తెలంగాణలో విద్యా రంగం క్షీణిస్తున్నదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.ఆయన తెలిపారు రాష్ట్ర చరిత్రలో ఇంత పెద్ద స్థాయిలో విద్యాసంస్థలు మూతపడటం ఇది మొదటిసారి అని అన్నారు.సుమారు 2,500 విద్యాసంస్థలు మూసివేయడం వల్ల వేలాది మంది విద్యార్థులు చదువు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.బండి సంజయ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యా రంగం పూర్తిగా నిర్లక్ష్యం పాలవుతోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల లభ్యత లేక విద్యార్థులు కాలేజీ ఫీజులు చెల్లించలేకపోతున్నారు.ఫ్యాకల్టీ,నాన్ టీచింగ్ సిబ్బంది జీతాలు నెలల తరబడి బకాయిల్లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అని పేర్కొన్నారు.అంతేకాదు,విద్యార్థులు ప్రభుత్వంపై నిరసనలు వ్యక్తం చేస్తున్నా, వారి సమస్యలను పరిష్కరించకుండా అధికార పార్టీ నేతలు రాజకీయ ప్రదర్శనలతో సమయం గడుపుతున్నారని ఆయన విమర్శించారు.సంజయ్ అన్నారు,బీఆర్ఎస్



పాలనలో ప్రారంభమైన నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది.రెండు ప్రభుత్వాల అజాగ్రత్తల వల్ల విద్యా వ్యవస్థ కూలిపోతోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10,500 కోట్లకు చేరాయి.కనీసం ఆ మొత్తం సగంచెల్లించాలని యాజమాన్యాలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నా,కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతోఆడుకుంటున్నారు" అని ట్వీట్ చేశారు.ఆయన కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పునరుద్ధరించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అంతరిక్షంలో ఏఐ డేటా కు గూగుల్ శ్రీకారం




**కరూర్, నవంబర్03:**టెక్నాలజీ దిగ్గజం గూగుల్ మరో భారీ ప్రయోగానికి తెరతీసింది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కోసం ఏకంగా అంతరిక్షంలోనే డేటా సెంటర్లను నిర్మించేందుకు పరిశోధనలు ప్రారంభించినట్లు సంచలన ప్రకటన చేసింది.ఈ మూన్‌షాట్ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ సన్‌క్యాచర్ పేరుతో చేపట్టినట్లు కంపెనీ వెల్లడించింది.భవిష్యత్తులో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో ఈ ప్రాజెక్ట్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనుందని గూగుల్ భావిస్తోంది.ఈ ప్రకటన అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అంతరిక్షంలో భారీ డేటా సెంటర్లు రానున్నాయని అంచనా వేసిన కొద్ది వారాలకే రావడం గమనార్హం.ప్రాజెక్టు వివరాలు,లక్ష్యం ఈ ప్రాజెక్టులో భాగంగా,గూగుల్ తన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్స్ (టీపీయూ) ను అంతరిక్షంలోకి పంపనుంది.సౌరశక్తితో పనిచేసే చిన్నపాటి ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేసి,వాటి ద్వారా ఏఐ డేటా సెంటర్లను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఉపగ్రహాలను ఒకదానికొకటి ఫ్రీస్పేస్ ఆప్టికల్ లింక్స్ ద్వారా అనుసంధానిస్తారు.గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ,మా టీపీయూలు అంతరిక్షంలోకి వెళ్తున్నాయి.క్వాంటం కంప్యూటింగ్,అటానమస్ డ్రైవింగ్ లాంటి మా మూన్‌షాట్ ప్రాజెక్టుల స్ఫూర్తితోనే"ప్రాజెక్ట్ సన్‌క్యాచర్‌ను ప్రారంభించాం. సౌరశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంతరిక్షంలో ఏఐ వ్యవస్థలను ఎలా నిర్మించవచ్చో అన్వేషిస్తున్నాం" అని తెలిపారు. 2027 ప్రారంభం నాటికి ప్లానెట్ సంస్థ భాగస్వామ్యంతో రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాలను ప్రయోగించడమే తమ తదుపరి లక్ష్యమని ఆయన వివరించారు.అంతరిక్షంలో ఎందుకు? ఏఐ అల్గారిథమ్‌లకు అపారమైన విద్యుత్ శక్తి అవసరం.భూమిపై ఈ విద్యుత్ అవసరాలు పర్యావరణంపై భారం మోపుతున్నందున గూగుల్ అంతరిక్షాన్ని పరిష్కారంగా ఎంచుకుంది.ఎక్కువ సామర్థ్యం: భూమి మీద కంటే అంతరిక్షంలోని సరైన కక్ష్యలో ఉండే సోలార్ ప్యానెల్ 8 రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తుంది.నిరంతరాయ విద్యుత్: అంతరిక్షంలో దాదాపు నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు,దీంతో బ్యాటరీల అవసరం తగ్గుతుంది.లక్ష్యం:భూమిపై వనరుల వినియోగాన్ని తగ్గించి,ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాలంటే అంతరిక్షమే సరైన ప్రదేశమని గూగుల్ పేర్కొంది.రేడియేషన్,థర్మల్ మేనేజ్‌మెంట్ వంటి సాంకేతిక సవాళ్లు ఉన్నప్పటికీ, తమ ట్రిలియంజనరేషన్ టీపీయూలు భూమికి సమీప కక్ష్యలోని రేడియేషన్‌ను తట్టుకోగలవని గూగుల్ తెలిపింది.

# రష్యా కె.ఎ69 స్టెల్త్ క్షిపణి టెక్నాలజీ భారత్‌కు ఆఫర్

**కరీంనగర్, నవంబర్04:**రష్యా గవర్నమెంట్ భారతానికి తన 69 అనే ఎయిర్‌లాంచ్డ్ స్టెల్త్ క్రూయిజ్ క్షిపణి టెక్నాలజీని బదిలీ చేసే ప్రతిపాదన చేసిందని సమాచారాలు ఉన్నాయి.ఈ పథకం ప్రకారం ర్తీ69లను స్వదేశంలో తయారు చేయగలదు మరియు సుఖోయ్30 వంటి యుద్ధవిమానాల్లో వాటిని అమర్చి ఉపయోగించుకోవచ్చు.దీని వల్ల వైమానిక సామర్థ్యం బలోపేతమవుతుంది.సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన క్రూయిజ్ మిస్సైల్.తక్కువ ఎత్తులో వెళ్లుతూ వాయుసంరక్షణ వ్యవస్థలను తప్పించుకొని లక్ష్యాలను ప్రభావితం చేయగల సామర్థ్యం.దేన్ని సుమారు 710 కిలోల బరువు; ఇందులో 310 కిలోల అధికపోటెన్సీ వార్హెడ్ ఉంటుంది.గైడెన్స్‌కు ఇనర్షియల్ నావిగేషన్, గ్లోనాస్ మరియు ఎలెక్ట్రో ఆప్టికల్/ఇన్ఫ్రారెడ్ సీకర్ వంటి సిస్టమ్స్ ఉంటాయి.ఈ క్షిపణి రీగిలిజు అభివృద్ధి చేసినదిగా చెప్పబడుతుంది మరియు యుద్ధ పరిస్థితుల్లో వినియోగం కూడా జరిగినది.భారత సందర్భంలో తఫావత్:ప్రస్తుతలో సుఖోయ్30 లపై బ్రహ్మోస్‌తి వాడకం ఉంది అది భారీ (సుమారు 2,500 కిలోలు) కావడంతో ఒక వాయుపక్షి ఒకేసారి పరిమిత సంఖ్యలోనే తేలికపరచగలదు.69 తేలికగానే ఉండటంతో సుఖోయ్‌లపై ఎక్కువ సంకేతాలను తీసుకెళ్ళే అవకాశం ఉంది (ఉదాహరణకు ఒకే విమానంలో 3-469లు),వేగంగా వ్యవహరించగల సమర్థత పెరగవచ్చని విశ్లేషకులు సూచిస్తారు.డొమెస్టిక్ ఉత్పత్తి అవకాశాలు: అటువంటి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ద్వారా మొదట రష్యా నుంచి కొంత భాగం పంపిణీ చేసి, తర్వాత భారత సంస్థలు (వంటివి)లో భాగస్వామ్యంతో స్థానికంగా తయారీ ఏర్పాటుచేయవచ్చు.వార్తల ప్రకారం కనీసం 200-300 ఖ69ల ఆర్డర్




పెట్టడం మొదటి దశలో అవసరమైతే అది ప్రత్యామ్నాయ మార్గంగా ఉండగలదు.పాజిటివ్‌నెగెటివ్ అంశాలు:ఈ ఒప్పందం భారత్‌కు వ్యూహాత్మకంగా లాభం ఇస్తుంది వైమానిక దళ సామర్థ్యాన్ని,దూరస్థ లాంగ్ రేంజ్ స్టెల్త్ హిట్ సామర్థ్యాన్ని పెంచే అవకాశం ఉంది మరియు మేక్‌ఇన్ ఇండియా"కు తోడ్పడుతుంది. అయినప్పటికీ భూమికి ఎదురయ్యే సవాళ్లు కూడాఉంటాయి అంతర్జాతీయ ఫోరంల్లో ఉన్న ఏకీకరణలు, వంటి అమెరికా సంబంధిత ప్రతికూల పరిణామాలు,పశ్చిమ దేశాలతో పెరుగుతున్న రక్షణ సంబంధ పరిధులు ఈ ఒప్పందాన్ని క్లిష్టం చేయొచ్చు.అధికారులు,విదేశక విధాన పరంగా అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటారు;కొన్ని ప్రకటనల ప్రకారం ఈ విషయంపై ప్రభుత్వం 2026 ప్రారంభంలో నిర్ణయం తీసుకునే సూచన ఉంది.

# ఎట్టకేలకు కాళ్లు నొక్కించుకున్న పంతులమ్మపై సస్పెన్షన్ వేటు



**హైదరాబాద్, నవంబర్05:** పిల్లలకు విద్యాబుద్ధలు నేర్పించి,వారి బంగారు భవితకు బాటలు వేయాల్సిన టీచర్లే వికృత చేష్టలకు పాల్పడితే తగిన శిక్షకు గురికావాల్సిందే.తల్లిదండ్రులు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి తమ పిల్లలను స్కూలుకు పంపిస్తారు.చక్కగా చదువుకుని,తమను ఉద్ధరిస్తారనే కొండంత ఆశతో స్కూలుకు పంపిస్తారు.ఉపాధ్యాయులపై ఎనలేని గౌరవాన్ని చూపిస్తారు.అంతెందుకు సమాజంలో కూడా ఉపాధ్యాయుల పై ఒక ప్రత్యేక గౌరవం ఉంది. అలాంటి టీచర్లు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి,పిచ్చివేషాలు వేస్తే అందుకు తగిన ఫలితాన్ని అనుభవించాల్సి వస్తుందని ఈ ఉదంతం తెలుపుతున్నది.సర్వత్రా విమర్శలతో చర్యలు తీసుకున్న అధికారులు శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలిక గిరిజన ఆశ్రమపాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న సుజాత ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ వీడియోలో సదరు ఉపాధ్యాయురాలు ఎంతో హుందాగా సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ కుర్చీలో కూర్చుని ఉండగా ఇద్దరు విద్యార్థినులు నేలపై మోకాళ్లపై కూర్చుని ఆమె కాళ్లు నొక్కడం వీడియోలో కనిపించింది. ఆమె తీరుపై సర్వాత్రా విమర్శలతో పాటు విధుల నుంచి తొలగించాలనే డిమాండ్ పెరిగింది.దీంతో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని,ఉపాధ్యాయురాలు సుజాతను సస్పెండ్ చేస్తూ పీతంపేట ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక సుజాతపై విచారణ పూర్తయ్యేవరకూ ఆమెపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది.

# కేవలం ..399కే ఫైబర్ బేసిక్ ప్లాన్

దేశీయ టెలికాం రంగంలో మరోసారి పోటీని పెంచుతూ బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారుల కోసం ఆకర్షణీయమైన ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ ఆఫర్‌ను ప్రకటించింది. తాజాగా సంస్థ ఫైబర్ బేసిక్ ప్లాన్‌ను కేవలం.399 నెలసరి చార్జీతో అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ ప్లాన్‌లో యూజర్లు నెలకు 3300 హైస్పీడ్ డేటాను 60వేగంతో పొందగలరు.ఆ లిమిట్ పూర్తయిన తర్వాత కూడా కనెక్షన్ పూర్తిగా నిలిచిపోకుండా 4స్పీడ్‌తో కొనసాగుతుంది,ఇది వినియోగదారుల కోసం పెద్ద ప్లస్ పాయింట్.బీఎస్ఎన్ఎల్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్లాన్‌లో మొదటి నెల ఉచితం,అంటే కొత్త యూజర్లకు అదనపు ఖర్చు ఉండదు.అంతేకాక,మొదటి మూడునెలల పాటుప్రతినెల 100తగ్గింపు కూడా అందిస్తుంది. ఈఆఫర్ దేశవ్యాప్తంగా ఎక్కువశాతం పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటుంది.



## ఉద్యోగులకు ఐబిఎమ్ భారీ లేఆఫ్స్ కు సిద్ధం?




**హైదరాబాద్,నవంబర్05:**ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం ఐబిఎమ్ మళ్లీ భారీ సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టింది. కంపెనీ తాజా ప్రకటన ప్రకారం,ఈ త్రైమాసికంలో వేలాది ఉద్యోగులు ప్రభావితమయ్యేలా ఉద్యోగాల్లో కోతలు అమలు చేయనుంది.ఈ నిర్ణయం సంస్థ వ్యూహాత్మక దిశలో భాగమని, అధిక లాభదాయక సాఫ్ట్‌వేర్ విభాగాలపై దృష్టి కేంద్రీకరించడమే లక్ష్యమని ఐబిఎమ్ స్పష్టం చేసింది.ఐబిఎమ్ తన ప్రకటనలో,మా వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని శ్రామిక శక్తిని క్రమం తప్పకుండా సమీక్షిస్తాము.ఈ త్రైమాసికంలో మా గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో తక్కువ సింగిల్‌డిజిట్ శాతం ఉద్యోగులను ప్రభావితం చేసే చర్యలు తీసుకుంటున్నాము" అని పేర్కొంది.ప్రస్తుతం ఐబిఎమ్‌లో సుమారు 2.7 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.ఈ ప్రకటన ప్రకారం సుమారు 2 నుండి 3 శాతం వరకు, అంటే వేల మంది ఉద్యోగులు ఈ కోతల ప్రభావానికి లోనవుతారని అంచనా.సీఈఓ అరవింద్ కృష్ణ నేతృత్వంలో కంపెనీ గత కొన్నేళ్లుగా (కృత్రిమ మేధస్సు) మరియు క్లౌడ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ సేవలపై ఎక్కువగా దృష్టి పెట్టింది.2019లో కొనుగోలు చేసిన విభాగం ద్వారా ఐబిఎమ్ క్లౌడ్ మార్కెట్లో తన స్థావరాన్ని మరింత బలపరిచింది.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీకి పెరుగుతున్న డిమాండ్‌ను ఐబిఎమ్ ఒకవృద్ధి అవకాశంగా ఉపయోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఇటీవల విడుదలైన త్రైమాసిక ఫలితాలు పెట్టుబడిదారులను కొంత నిరాశకు గురి చేశాయి.ముఖ్యంగా క్లౌడ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో వృద్ధి మందగించడం మరియు డిమాండ్ నుంచి ఆశించిన లాభాలు రాకపోవడం మార్కెట్లోసందేహాలురేకెత్తించాయి. దీని ప్రభావంగా,ఈ ఏడాది 35 పెరిగిన ఐబిఎమ్ షేర్లు మంగళవారం సుమారు 2 వరకు పడిపోయాయి.ఐబిఎమ్ నిర్ణయం ప్రస్తుతం టెక్ రంగంలో జరుగుతున్న విస్తృత మార్పులను ప్రతిబింబిస్తోంది.పెద్ద టెక్ కంపెనీలు ఇప్పుడు ఆటోమేషన్,సాఫ్ట్‌వేర్ ఆధారిత ఆదాయ నమూనాల వైపువేగంగా దృష్టి మళ్లిస్తున్నాయి. క్లౌడ్ సర్వీసులపై పెరుగుతున్న డిమాండ్ ఉన్నప్పటికీ,ఈ మార్పులు తాత్కాలికంగా ఉద్యోగాలపై ప్రతికూల ప్రభావం చూపేఅవకాశంఉంది.అయినప్పటికీ,ఐబిఎమ్ దీన్ని భవిష్యత్ సాంకేతిక దిశలో ముందడుగుగా చూస్తోంది.

## సూపర్ మూన్ తో ఆకాశంలో అద్భుతం



**కర్నూలు,నవంబర్04:**ఈ రోజు రాత్రి ఆకాశం ప్రేమికులకు,ఖగోళ శాస్త్రాభిమానులకు అద్భుతమైన విందు కాబోతోంది.ఎందుకంటే ఈ రాత్రి బీవర్ సూపర్ మూన్ 2025) అనే అరుదైన సంఘటన జరగనుంది.చంద్రుడు తన కక్ష్యలో భూమికి అత్యంత దగ్గరగా చేరబోతున్నాడు.దీని వలన ఈ రోజు చంద్రుడు సాధారణంగా కనిపించే పరిమాణం కంటే 14 శాతం పెద్దగా,30 శాతం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపించనున్నాడు.ఈ అద్భుత దృశ్యం మన దేశంలో రాత్రి 6.49 గంటలకు పూర్ణ చంద్రునిగా దర్శనమిస్తుంది.ఆసక్తికర విషయం ఏమిటంటే ఈసూపర్ మూన్‌ను చూడటానికి ఎలాంటి టెలిస్కోప్ లేదా ప్రత్యేక పరికరాల అవసరం లేదు.సూపర్ మూన్ అంటే ఏమిటి?సాధారణంగా చంద్రుడు భూమి చుట్టూ ఓ ఎలిప్టికల్ కక్ష్యలో తిరుగుతాడు.ఈ కక్ష్యలో ఒక దశలో చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా వస్తాడు దీనిని పెరిజీ"అంటారు.చంద్రుడు ఈ దశలో పూర్ణ చంద్రుడిగామారితే,దానినే సూపర్ మూన్ (2025) అంటారు.ఆ సమయంలో చంద్రుడు సాధారణ పూర్ణచంద్రుడి కంటే కొంచెం పెద్దగా, కాంతివంతంగా కనబడతాడు.బీవర్ సూపర్ మూన్‌కి పేరు ఎలా వచ్చింది?ప్రాచీన ఉత్తర అమెరికా సంస్కృతిలో నవంబర్ నెలలో బీవర్ జంతువులు తమ గూళ్లను నిర్మించుకునే సమయం ఉంటుంది.అందుకే నవంబర్ నెలలో వచ్చే సూపర్ మూన్‌ను "బీవర్ మూన్"అని పిలుస్తారు.ఈ సూపర్ మూన్ సీజన్ మార్పును సూచించే చిహ్నంగా కూడా భావిస్తారు.చంద్రుడు భూమికి సుమారు 3,56,000 కిలోమీటర్ల దూరంలో ఉండబోతున్నాడు. సాధారణంగా చంద్రుడు భూమికి సగటున 3,84,000 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. చంద్రుడు పెద్దగా, తెల్లగా కనిపించి, రాత్రి ఆకాశాన్ని మంత్ర ముగ్ధం చేయనున్నాడు.ఈ దృశ్యాన్ని ఓపెన్ ఏరియాలో,ఎక్కువ కాంతి కాలుష్యం లేని ప్రాంతంలో చూస్తే మరింత అద్భుతంగా కనిపిస్తుంది.ఖగోళ ప్రేమికులకు అరుదైన అవకాశం సంవత్సరానికి 2-3 సార్లు మాత్రమే సూపర్ మూన్ కనిపిస్తుంది. ఈ రాత్రి జరగబోయే బీవర్ సూపర్ మూన్"ఈ సంవత్సరంలోని చివరి సూపర్‌మూన్‌కావడంతో దీన్ని ఖచ్చితంగా మిస్‌కాకూడదు.ఇది ప్రకృతిలోని అద్భుతమైన విశ్వరహస్యాల్లోఒకటి. ఈ సూపర్ మూన్‌ను చూడటానికి ఎలాంటి టెలిస్కోప్ లేదా ప్రత్యేక పరికరాలఅవసరంలేదు.

## టాలీవుడ్ వర్కింగ్ స్టైల్‌పై సోనాక్షి కామెంట్స్



**టాలీవుడ్,నవంబర్05:** బాలీవుడ్ ప్రముఖ నటి సోనాక్షిసిన్హా తన జటాధరఖి చిత్ర ప్రమోషన్లలో భాగంగా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా ఆమెటాలీవుడ్,బాలీవుడ్ చిత్రపరిశ్రమల పనివిధానాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.దక్షిణాది పరిశ్రమలో ఉండే సమయపాలన, క్రమశిక్షణను ఆమె ప్రశంసించగా,ఈ విషయంలో బాలీవుడ్ చాలా నేర్చుకోవాలని సూచించారు.హిందీ పరిశ్రమలో పద్ధతి నచ్చదు: సోనాక్షి ఓ ఇంటర్వ్యూలో సోనాక్షి సిన్హా మాట్లాడుతూ,నేను గతంలో తమిళ,హిందీ భాషల్లో సినిమాలు చేశాను.ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను.దక్షిణాది సినీ పరిశ్రమలో కొన్ని విషయాలు నాకు బాగా నచ్చాయి,ముఖ్యంగా ఇక్కడి సమయపాలన అద్భుతం"అని అన్నారు.టాలీవుడ్‌లో ఉదయం 9 గంటలకు షూటింగ్ మొదలైతే సాయంత్రం 6 గంటల కల్లా కచ్చితంగా పూర్తిచేస్తారని,దీనికి ఎంతో క్రమశిక్షణ అవసరమని తెలిపారు.దీనికి భిన్నంగా,హిందీ పరిశ్రమలో ఇలాంటి వాతావరణం ఉండదు.అక్కడ సమయపాలన పాటించరు,అర్ధరాత్రి వరకు షూటింగ్‌లు జరుగుతూనే ఉంటాయి. ఆ పద్ధతి నాకు అస్సలు నచ్చదు,అని ఆమె స్పష్టం చేశారు.ఈ విషయంలో టాలీవుడ్‌ను చూసి హిందీ వాళ్లు మారాలని ఆమె కోరుకున్నారు.జటాధర సినిమా వివరాలుసోనాక్షిసిన్హా నటిస్తున్న ఈచిత్రం నవ దళపతి సుధీర్‌బాబు హీరోగా తెరకెక్కుతోంది.పాన్ ఇండియా ద్విభాషా చిత్రంగా రూపొందిన ఈసినిమాకు వెంకట్‌కళ్యాణ్,అభిషేక్‌జైస్వాల్ దర్శకత్వం వహించారు.జీస్టూడియోస్,ప్రేరణ అరోరాసమర్పణలో ఈచిత్రాన్నిఉమేశ్‌కుమార్‌బన్సల్,శివిన్‌నారంగ్,అరుణఅగర్వాల్ వంటివారు నిర్మించారు.ఈ సినిమా నవంబర్ 7న థియేటర్లలో కానుంది.

## ఓటీటీలోకి మిత్రమండలి ఎప్పుడంటే?



**టాలీవుడ్,నవంబర్04:**ఇటీవల ఓటీటీ లో కొత్త సినిమాలు,వెబ్ సిరీస్‌లు విడుదల అవుతుండడం చూస్తూనేఉన్నాం.థియేటర్లలో విడుదలైనసినిమాలు కూడా చాలా త్వరగా స్ట్రీమింగ్ అవుతుంటాయి. ఇప్పుడు,మిత్రమండలి సినిమా కూడా ఓటీటీపై విడుదలకు రెడీ అయింది.ప్రియదర్శి మరియు నిహారిక ఎన్ఎం హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమా అక్టోబర్ 16న థియేటర్లలో విడుదలైంది.కానీ,ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో తేడా చూపలేదు.ఈ సినిమా విజయేందర్ దర్శకత్వం వహించారు.ఇందులో బ్రహ్మానందం,వెన్నెల కిషోర్,సత్య,విష్ణు,రాగ్ మయూర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు.ఈ సినిమా విడుదలకు ముందే టీజర్ మరియు ట్రైలర్ ద్వారా మంచి హైప్ క్రియేట్ అయ్యింది.నవంబర్ 6న అమెజాన్ ప్రైమ్‌లోస్ట్రీమింగ్ సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా నవంబర్ 6 న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కేవలం 20 రోజుల్లోనే ఈ సినిమా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి రానుంది.

## మోదీని కలవనున్న మహిళల జట్టు.. సన్మానానికి ఏర్పాట్లు



**న్యూఢిల్లీ,నవంబర్ 05:**భారత మహిళల క్రికెట్ జట్టు ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీని ఢిల్లీలో కలిశారు.మహిళా క్రికెటర్ల అద్భుతమైన విజయం,ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో గెలుపు సాధించడం దేశానికి గర్వకారణం అని ప్రధానమంత్రి మోదీ అభినందించారు.ఈ ఘన సందర్భంలో మోదీ క్రీడాకారిణులతో స్వయంగా ముచ్చటించారు మరియు వారి కృషిని గుర్తిస్తూ సన్మానం ప్రకటించారు.ప్రధానమంత్రి మోదీ ఈ విజయాన్ని యువతకు, ముఖ్యంగా బాలికలకు ప్రేరణగా పేర్కొన్నారు.ఇది కేవలం ఒక కప్ గెలవడం మాత్రమే కాక,భారతదేశంలోని నారీశక్తి పెరిగిన ఆత్మవిశ్వాసం,పట్టుదల,బలానికి సంకేతం అని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్న గ్రామాలు,పట్టణాల నుండి వచ్చిన క్రీడాకారిణులు భవిష్యత్తులో ఛాంపియన్‌లకు మార్గదర్శకంగా నిలుస్తారని,వారి తల్లిదండ్రుల కృషిని కూడా ప్రశంసించారు.చారిత్రక ఘట్టంగా,మహిళల క్రికెట్‌లో భారత్‌కు ఇది తొలిఐసీసీ టైటిల్ అవడంతో,దేశం మొత్తం ఉత్సాహంలో మునిగిపోయింది. బీసీసీఐ 51 కోట్ల రూపాయల నగదు బహుమతితో క్రీడాకారిణులను సత్కరించగా,ఈ ఘన విజయం భారత మహిళా క్రికెట్‌కు"గోల్డెన్ చాప్టర్‌"గా నిలుస్తుందని నిపుణులు పేర్కొన్నారు.

## రెండో పెళ్లికి ముందు భార్య అంగీకారం తప్పనిసరి : కేరళ హైకోర్టు




**న్యూఢిల్లీ,నవంబర్ 04:**కేరళ హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు ముస్లిం వ్యక్తిగత చట్టాలపై కొత్త చర్చకు దారితీసింది.ముస్లిం పర్సనల్ లా ప్రకారం ఒకపురుషుడు నాలుగు భార్యలను వివాహం చేసుకునే హక్కుఉన్నప్పటికీ,ఆ హక్కు అమలు చేసే విధానం చట్టపరంగా సరిచూసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.వి.కున్హికృష్ణన్ మాట్లాడుతూ మొదటి భార్య బతికి ఉండగా రెండో వివాహాన్ని రిజిస్టర్ చేయాలంటే,అధికారులకు ఆమె స్పష్టమైన అంగీకారం ఉందో లేదో పరిశీలించడం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.అదేవిధంగా,మతాచారాలు సమాజంలో గౌరవనీయమైనవే అయినా, రాజ్యాంగ హక్కులు వాటికంటే ఉన్నతమైనవి. వ్యక్తిగత చట్టాలు రాజ్యాంగ పరిమితులలోనే అమలుకావాలి" అని ఆయన పేర్కొన్నారు.భార్య సమ్మతితోనే చట్టబద్ధమైన రెండో వివాహం కోర్టుతీర్పు ప్రకారం,మతం అనుమతిస్తున్నందుకే ఎవరైనా స్వేచ్ఛగా రెండో వివాహం చేసుకోవడం చట్టబద్ధం కాదు. పెళ్లి రిజిస్ట్రేషన్ సమయంలో అధికారులకు మొదటి భార్య యొక్క రాతపూర్వక సమ్మతి పత్రం చూపించాల్సిన అవసరం ఉందని కోర్టు సూచించింది.ఇది మహిళల హక్కులను కాపాడటమే కాకుండా,సమానత్వం అనే రాజ్యాంగ సూత్రాన్ని బలోపేతం చేస్తుందని తీర్పు పేర్కొంది.రాజ్యాంగ పరిరక్షణలో మహిళా గౌరవం ఈ తీర్పు కేవలం ముస్లిం చట్టాలకే కాకుండా,సమాజంలో మహిళల స్థానం మరియు గౌరవానికి సంబంధించిన పెద్ద సందేశాన్ని ఇస్తోంది.కోర్టు అభిప్రాయం ప్రకారం,ప్రతి మహిళకూ తన జీవిత భాగస్వామి నిర్ణయాల్లో సమాన హక్కు ఉంది.ఈ తీర్పు భవిష్యత్తులో వివాహ సంబంధ కేసుల్లో న్యాయపరమైన మార్గదర్శకంగా ఉండే అవకాశం ఉంది.

## ఒంటరిగానే టీవీకే పోరు..హీరో విజయ్ సీఎం అభ్యర్థి



**రంగారెడ్డి,నవంబర్04:**విజయ్ పార్టీ 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పాల్గొంటుందని అధికారికంగా ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకుడైన నటుడు విజయ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నుకున్నట్లు మహాబలిపురంలోని ప్రత్యేక జనరల్ కౌన్సిల్ సమావేశంలో ప్రకటించబడింది.సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,000 పైగా సభ్యులు హాజరయ్యారు.సెప్టెంబర్ 27న కరూర్ ర్యాలీలో జరిగిన 41 మంది మరణాలను జ్ఞాపకార్థం రెండు నిమిషాల మౌనంతో ప్రారంభించారు.భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలని పార్టీ స్పష్టం చేసింది.ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలకు సంబంధించి 12 కీలక తీర్మానాలు ఆమోదించబడ్డాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని డీఎంకే,కేంద్ర బీజేపీ ప్రభుత్వం తమిళుల ప్రయోజనాలను రక్షించడంలో విఫలమయ్యాయని విమర్శించింది. మహిళల భద్రత,ధాన్యం సేకరణలో జాప్యం,పంట సమస్యలు,పారిశ్రామిక పెట్టుబడులు,ఉద్యోగ కల్పన వంటి అంశాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని పార్టీ కోరింది.అన్ని ఎన్నికల నిర్ణయాల అధికారం కేవలం విజయ్‌కు మాత్రమే ఉంటుందని, 2026 ఎన్నికల్లో టీవీకే పార్టీ సొంత కూటమికి నాయకత్వం వహిస్తుందని స్పష్టం చేశారు.

## రేపే బీహార్ అసెంబ్లీ తొలి దశ ఎన్నికలు



ముఖ్య నేతల పోరు,నితీశ్ కేబినెట్ అగ్నిపరీక్షఈ దశలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16మంది మంత్రులు తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. వీరిలో 11మంది బీజేపీ,ఐదుగురు జేడీ(యూ)మంత్రులు ఉన్నారు.ఈ ఎన్నికలు నితీశ్ ప్రభుత్వ పాలన, విశ్వసనీయతకు ఒకరకంగా అగ్నిపరీక్షగా మారాయి.మరోవైపు,ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ (రాఘోపూర్), ఆయన సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపుకోసం తీవ్రంగా శ్రమించారు.ఆసక్తికర నియోజకవర్గాలు: తారాపూర్(ముంగేర్):ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి పోటీ చేస్తున్నారు. ఇక్కడ చతుర్ముఖ పోరు నెలకొంది.మొకామా (పాట్నా రూరల్): దులార్‌చంద్ యాదవ్ హత్య కేసు నేపథ్యంలో ఈ స్థానం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ జేడీ(యూ) నుంచి అనంత్ సింగ్,ఆర్జేడీ నుంచి వీణా దేవి పోటీపడుతున్నారు.కళాకారుల హవా, కుల సమీకరణాలు ఈ ఎన్నికల్లో కళారంగానికి చెందిన ప్రముఖులు ఠాకూర్: ప్రముఖ జానపద గాయని మైథిలి ఠాకూర్‌ను బీజేపీ దర్భంగా జిల్లాలోని అలీనగర్ నుంచి బరిలోకి దించింది. ఆమెకుమిథిలాంచల్ ప్రాంతంలో ఉన్నప్రజాదరణ కీలకం కానుంది.కేసరి లాల్ యాదవ్: భోజ్‌పురి సూపర్ స్టార్ కేసరి లాల్ యాదవ్ ఆర్జేడీ తరఫున ఛాప్రా నుంచి పోటీ చేస్తున్నారు.లఖిసరాయ్: ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కాంగ్రెస్ అభ్యర్థితో తలపడుతూ వరుసగా మూడో విజయంపై కన్నేశారు. బేగుసరాయ్ వంటి స్థానాల్లోకుల సమీకరణాలు కానున్నాయి.



## త్వరలోనే రిటైర్మెంట్ తీసుకుంటా: రొనాల్డో

**పోర్చుగీస్,నవంబర్05:**ఫుట్‌బాల్ ప్రపంచంలో లెజెండ్" అనే పదానికి అర్థం చెప్పాలంటే క్రిస్టియానో రొనాల్డో పేరే సరిపోతుంది.అద్భుత ప్రతిభ,అచంచల కృషి,అజేయ మనోబలం కలిగిన ఈ పోర్చుగీస్ స్టార్ ఇప్పుడు తన కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్టు కనిపిస్తోంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో రొనాల్డో మాట్లాడుతూ,త్వరలోనే రిటైర్మెంట్ ప్రకటించబోతున్నట్టు సంకేతాలు ఇచ్చారు.ఇది నిజంగానే కష్టంగా ఉంటుంది. నేను కచ్చితంగా ఏడ్చేస్తాను. 25 ఏళ్ల వయసు నుంచే నేను నా ఫ్యూచర్ ప్లాన్ రెడీ చేసుకున్నాను.నాకు వేరే ప్యాషన్స్ ఉన్నాయి.కాబట్టి పెద్దగా బోర్ కొట్టకపోవచ్చు.రిటైర్మెంట్ తర్వాత నా కోసం,నా పిల్లల కోసం ఎక్కువ సమయాన్ని కేటాయిస్తాను అని తెలిపారు.2003లో మాంచెస్టర్ యునైటెడ్ తరపున అరంగేట్రం చేసిన రొనాల్డో,తర్వాత రియల్ మాడ్రిడ్,జువెంటస్,అల్ నస్ర్ వంటి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు.ఈ ప్రయాణంలో అయిదు బాలన్ డి'ఓర్ అవార్డులు, అనేక లీగ్ టైటిల్స్ ,ఛాంపియన్స్ లీగ్ విజయాలు సాధించాడు.అంతేకాదు,పోర్చుగల్ తరపున యూరో 2016,నేషన్స్ లీగ్ 2019 ట్రోఫీలను గెలిపించి దేశ చరిత్రలో నిలిచిపోయాడు

## మగాళ్లకి పీరియడ్స్ వస్తే అమ్మాయిల బాధ అర్థమవుతుంది: రష్మిక



**టాలీవుడ్,నవంబర్05:**ఈ ఏడాది సినీ రంగంలో అత్యంత బిజీగా ఉన్న నటీమణుల్లో ఒకరు రష్మిక మందన్నా. ప్రతి రెండు నెలలకు ఒక సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను తన నటనతో,అందంతో, ఆకర్షణీయమైన పాత్రలతో అలరిస్తోంది.రష్మిక సినీ కెరీర్ ఇప్పటివరకు దూసుకుపోతూ, తెలుగు,తమిళ,హిందీ పరిశ్రమల్లో ఆదరణ పొందుతోంది.గత ఏడాది చివర్లో విడుదలైన"పుష్ప 2: ది రూల్‌ ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. ఈ సినిమాలో శ్రీవల్లి పాత్రలో ఆమె నటన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. రష్మిక పేరు మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. దాని తర్వాత ఆమె నటించిన వరుస సినిమాలు కూడా హిట్టయ్యాయి. ఈ ఏడాది ఆమె నటించిన ఛావా,సికందర్,కుబేర, థామా చిత్రాలు థియేటర్లలో విడుదలై మంచి వసూళ్లు సాధించాయి.ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం"ది గర్ల్ ఫ్రెండ్ ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది.షోలు,ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది.తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షో లో పాల్గొని సందడి చేసింది.

## కబడ్డీ ప్లేయర్ ను కాల్చి చంపిన బిష్ణోయ్ గ్యాంగ్



**న్యూఢిల్లీ,నవంబర్ 05:**పంజాబ్‌లో ప్రసిద్ధ కబడ్డీ ప్లేయర్ గుర్విందర్ సింగ్ ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చిచంపారు.పంజాబ్‌లోని మోగా జిల్లా పరిధిలో జరిగింది.ఈ ఘటన క్రీడా ప్రపంచాన్నే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగించింది.శత్రువులందరికీ ఇదే తమ హెచ్చరిక అని లో పోస్టు చేసింది.మీ దారులు మార్చుకోండి లేదా గుండెలో బుల్లెట్ దించుకోవడానికి రెడీగా ఉండండి అని పేర్కొంది.నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు 2016 నుంచి డ్రగ్స్,గ్యాంగ్‌స్టర్స్,క్రైమ్‌తో సంబంధమున్న 10 మంది కబడ్డీ ప్లేయర్లు హత్యకు గురికావడం గమనార్హం.ఇదిలా ఉండగా ఇటీవల భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త దర్శన్‌సింగ్ సహాసిని కెనడాలో బిష్ణోయ్ గ్యాంగ్ చంపినట్లు తెలిపింది. డబ్బులు ఇవ్వలేదని హత్య చేసినట్లు తెలిపింది.అలాగే కెనడాలోని పంజాబీ గాయకుడు చాని నట్టన్ ఇంటి వెలుపల జరిగిన కాల్పులు కూడా తామే జరిపినట్లు వెల్లడించింది.వరుసగా పంజాబ్‌లో ఇలాంటి హత్యా ఘటనలు జరుగుతున్నాయి.దీంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

## నానమ్మ ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను ఖండించిన అమన్‌జోత్ కౌర్

**న్యూఢిల్లీ,నవంబర్ 05:**మహిళల వన్డే ప్రపంచకప్ 2025) ఫైనల్‌లో అద్భుతమైన ప్రదర్శనతో భారత జట్టుకు చారిత్రక విజయం అందించిన ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్,ఇటీవల సోషల్ మీడియాలో ఆమె నానమ్మ భగవంతి కౌర్ ఆరోగ్యం బాగాలేదని,ఆమె మరణించారనే రూమర్స్ వైరల్ అయ్యాయి.అయితే,ఈ పుకార్లను అమన్‌జోత్ ఖండించారు.తన నానమ్మ ఆరోగ్యంగా ఉన్నారని,ఆన్‌లైన్‌లో ప్రచారమవుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ నెల 2న దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన తర్వాత,అమన్‌జోత్ తండ్రి భూపిందర్ సింగ్ ఒక షాకింగ్ నిజాన్ని వెల్లడించారు.టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో అమన్‌జోత్ నానమ్మ భగవంతి కౌర్‌కు గుండెపోటు వచ్చిందని,అయితే ఆటపై ఆమె ఏకాగ్రత దెబ్బతినకూడదనే ఉద్దేశంతో ఈ విషయాన్ని ఆమెకు తెలియజేయలేదని తెలిపారు.అమన్‌జోత్ క్రికెటర్‌గా ఎదగడంలో ఆమె నానమ్మ పాత్ర ఎంతో ఉందని, చిన్నప్పుడు మొహాలీలోని వీధుల్లో అబ్బాయిలతో క్రికెట్ ఆడుతున్నప్పుడు ఆమెకు అండగా నిలిచింది నానమ్మేనని భూపిందర్ సింగ్"ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.ఈ వార్త బయటకు వచ్చిన తర్వాత అమన్‌జోత్ నానమ్మ చనిపోయిందంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం మొదలైంది.ఈ పుకార్లు వ్యాపించడంతో అమన్‌జోత్ స్వయంగా స్పందించింది. "నా నానమ్మ ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నారు.దయచేసి ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు,వ్యాప్తి చేయవద్దు.నా ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ మెసేజ్‌లు పంపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.నా 90ల కిడ్ చాలా బాగుంది" అని ఆమె ట్వీట్ చేశారు.